# సీఎం సహాయనిధి మంజూరు



ఎల్‌ఓసీ అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 8, ప్రభాతవార్త :** మంగళవారం నారాయణపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో కొయిల్‌కొండ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ఎ.చిన్నయ్య తండ్రి హన్మయ్య కు క్యాన్సర్ శస్త్ర చికిత్స కొరకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.1లక్షల 25 వేల ఎల్‌ఓసీ సి వారి కుమారునికి అం దజేశారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మం త్రి పేదల పాలిట పెన్నిధిగా ఆత్మ గౌరవం కాపాడే విధంగా ప్రజలకు ఏ అవసరం వచ్చిన ఏ కార్పోరేట్ ఆసుపత్రికి వెళ్లిన ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఎందరికో సహాయం చేస్తున్న గొప్ప వ్యక్తి తెలం గాణ రాష్ట్రానికి దొరకడం మనం చేసుకున్న అదృష్టంగా భావించాలని అన్నారు. ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యేకు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మహబూబ్‌నగర్



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

# చట్టాలపై అవగాహన తప్పనిసరి

## - బొల్లు మహేందర్

**నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 8, ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో హ్యూమన్ రైట్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా రాష్ట్ర అధ్యక్షుడు బొల్లు మహేందర్ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగం, చట్టాలపై ప్రజలు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. అంతేకాక ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్ అసోసియేషన్ చట్టాలపై అవగాహన కల్పించే బాద్యత తీసుకోవాలన్నారు. మంగళవారం నారాయణపేటలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడుతో పాటు నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గౌని లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు సమాజంలో అన్యాయాన్ని ప్రశ్నించడానికి రాజ్యాంగబద్ధమైన చట్టాల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను అనునిత్యం ప్రజల్లో ఉంటూ అయోధ్యను ప్రజలకు భాగస్వామ్యం చేయాలని సూచించారు. ముఖ్యంగా యువత ప్రజల యొక్క సమస్యల మీద పోరాడుతూ ప్రజలకు మానవ హక్కుల గురించి వివరించి వాళ్లని చైతన్య పరచాలని కోరారు.

# మస్తీపూర్ క్రాస్ రోడ్డు నుంచి జూరాల ప్రాజెక్టు వరకు బీటీ రోడ్డు వేయాలి

## - కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె.రాజన్న



కె.రాజన్న

**అమరచింత, నవంబర్ 8, ప్రభాతవార్త :** మస్తీపూర్ క్రాస్ రోడ్డు నుండి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వరకు బీటీ రోడ్డు వేయాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె.రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు, అమరచింత మండలంలో వేలాది మంది రైతులు చెరుకు పంటను పండిస్తున్నారని చెరుకు కోతలు ప్రారంభమ య్యాయని రైతులు చెరుకు పంటను ట్రాక్టర్ల ద్వారా కృష్ణవేషి షుగర్ ఫ్యాక్టరీ తరలిస్తుంటే జూరాల ప్రాజెక్టు రోడ్డు గుంతలు ఉండడంతో చెరుకు ట్రాక్టర్లు బోల్తా పడుతున్నాయని చెరుకు రైతులు నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చెరుకు రైతుల బాధలను స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మస్తీపూర్ క్రాస్ రోడ్డు నుండి జూరాల ప్రాజెక్టు రోడ్డు వేసి చెరుకు రైతుల సమ స్య పరిష్కరించాలని ఆయన ఎమ్మెల్యే ను కోరారు. ప్రభుత్వం బీటీ రోడ్డు వేయకుంటే రైతులు పం డించిన చెరుకు పంటను ఫ్యాక్టరీ కి తరలించడానికి చాలా ఇబ్బందులు పడతారని చెరుకు రైతులకు ప్రత్యామ్నాయంగా ఫ్యాక్టరీ యాజమాన్యం రోడ్లకు నిధులు కేటాయించాలని ఆయన షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని కోరారు.

# ఘనంగా టీపీసీసీ అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు, నవంబర్ 8, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 53వ పుట్టిన రోజు వేడుకలను మండల కాం గ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సు భాష్‌చౌక్‌లో ఆయన చిత్రపటం ముందు కేకు కోసి, స్వీ ట్స్ పంచి ఘనంగా నిర్వహిం చారు. అనంతరం నేతలు మా ట్లాడుతూరేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ 2023లో అధికారంలోకి రావడం ఖాయ మని ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వర్కిం గ్ ప్రెసిడెంట్ విజయ్ వర్దన్ రెడ్డి, జిల్లా యూత్ నాయకులు రంజిత్ కుమార్, కౌన్సిలర్ పార్వతి మహేందర్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు బషీర్, హరిశంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు సురేందర్ గౌడ్,వెంకటేష్ సాగర్, టౌన్ యూత్ అధ్యక్షుడు రణధీర్ రెడ్డి, జిల్లా మైనార్టీ నాయకులు షకీల్, బీసీ సెల్ నాయకులు రాములు యాదవ్, ఎస్సీ సెల్ నాయకులు సర్వేశ్, మండల నాయకులు హరికుమార్ రెడ్డి, దయాకర్ రెడ్డి, సత్యనారాయణ, యుగంధర్ రెడ్డి, గంధం సునీల్ కుమార్, జీవన్ గౌడ్, రజక నరసింహ, మండల యూత్ నాయకులు భానుప్రకాష్, హేమంత్ రెడ్డి, గంధం అంజి, పరుశురాము, ఎండి సాధిక్, నాయకులు శ్రీను యాదవ్, ఖాసీం, మాలిక్, లోకేష్ పాల్గొన్నారు.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న రాజేంద్రప్రసాద్ యాదవ్

**శ్రీరంగాపురం :** మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో మంగళవారం తెలం గాణ కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షు డు రేవంత్ రెడ్డి జన్మదినా న్ని పుర స్కరించుకొని విద్యార్థులకు నో టు పుస్తకాలు, బుక్స్, పె న్నులు అందజేయడం జరిగింది. మండల యూ త్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. గంగాధర్ ఆధ్వర్యంలో నోటు బుక్స్ పంపిణీ చేసి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటీసీ, టీపీసీసీ బీసీ విభాగం ఉపాధ్యాక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ పాల్గొని కేక్ కటింగ్ చేసి తదనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంబాళాపూర్ ఎంపీటీసీ మేకల ఎల్లస్వామి, మండల ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి ఆశన్న, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్.పురుషోత్తం, గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి అశోక్, ఆటో రమేష్, వెంకటాపురం యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ రెడ్డి కృషి పట్ల జర్నలిస్టుల హర్షం



మంత్రి సబితా ఇంద్రారెడ్డి ని కలిసిన శ్రీకాంత్ రెడ్డి బృందం

**పెబ్బేరు, నవంబర్ 8, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూ జే ఐజెయు జిల్లా అధ్యక్షుడు కోంపల్లి శ్రీకాంత్ రెడ్డి పనితీరు పట్ల వనపర్తి జిల్లాలోని పలువురు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజేంద్ర నగర్ నియోజకవర్గా పరిధిలోని శం షాబాద్ మండల సీనియర్ జర్నలిస్టు మనోహార్ ఇటీవల గుండె పోటుకు గురయ్యాడు ఈ విషయం తెలుసుకు న్న శ్రీకాంత్ రెడ్డి మరియు సీనియర్ పాత్రికేయులు మేడం మధు శ్రీనివా స్ భూజంగ రెడ్డి బృందం మంగళ వారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స బితా ఇంద్రారెడ్డి, యువనేత కార్తిక్ రెడ్డి ని కలిసారు. ఈ సందర్భంగా మనోహార్ ఆరోగ్య పరిస్థితి, ఆర్థిక పరిస్థిపై విద్యాశాఖ మంత్రితో జర్నలిస్టులు చర్చించారు. అనంతరం చికిత్స పొందుతున్న ఆసుపత్రి వైద్యులతో మంత్రి మాట్లాడి జర్నలిస్టు మనోహార్ కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. వైద్యఖర్చుల కోసం లక్ష రూపాయాలను మంత్రి జర్నలిస్టులకు అందజేశారు. మనోహార్ కు అండగా ఉంటానని వారు హామీ ఇచ్చారు. జర్నలిస్టులు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునే వారే నిజమైన జర్నలిస్టు నేత అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో భీమయ్య, దామోదర్ రెడ్డి, సూర్యనారాయణ, బాలు, రఘు, శ్రీకాం త్, చంద్రకాంత్, శివ చరణ్, రాము, నరసింహ, వినయ్, నరేందర్, వినోద్, తదితరులు ఉన్నారు

# వనపర్తిలో రోడ్ల విస్తరణకు సహకరించాలి

## పట్టణ టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి

**వనపర్తి టౌన్, నవంబర్ 8, ప్రభాతవార్త :** పట్టణంలోని రోడ్ల విస్తరణకు సంపూర్ణంగా ప్రజలు సహకరించాలని వనపర్తి పట్టణ టీఆర్ఎస్ పార్టీ ప్రదాన కార్యదర్శి గంధం పరంజ్యోతి ఆర్యవైశ్యులను కోరారు. వనపర్తి సమగ్ర అభివృద్ధికి దశాబ్దాలుగా అడ్డుగోడగా నిలిచిన రోడ్ల విస్తరణ సమస్యను తన నాయకత్వ పటిమతో దృఢ సంకల్పాలతో పరిష్కరిస్తూ విస్తరణ చేపట్టిన మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి కి ప్రజలందరు సహకారం అందదండలు అవసరమని తెలిపారు. అప్పుడే చేపట్టిన పనులు వెంటనే పూర్తవుతాయని తెలిపారు. తమ ప్రాంతాల బాగుపడి తమ జీవన ప్రమా ణాలు మెరుగు పడతాయని భగవంతుని సంకల్పంగానే భావించి రోడ్ల విస్తరణలో భాగంగా తాము విశ్వసించిన పరమేశ్వరుడు అంతటా ఉంటాడనే నమ్మకంతో తమ ప్రార్థన స్థలాల స్థల మార్పిడి చేయడానికి ముస్లిం సోదరులు, బడుగు బలహీన వర్గాలు అంగీకరించి విస్తరణకు తోడ్పాటు అందిం చాయన్నారు. అదేవిధంగా సమాజంలో ఉన్నత వర్గమైన ఆర్యవైశ్య సోదరులు తాము విశ్వసించే జగన్మాత ఒక ప్రదేశానికో, ఒక వర్గానికో చెందినదో గాక సర్వ జగతిలో తానే ఉంటుందని బావించి స్థల మార్పిడికి అంగీకరించి తమ వ్యాపారాలకు, ఉన్నతికి నెలవై ఉన్న వనపర్తి పట్టణం, బీద వర్గాల కు నివసించే ప్రాంతమైన పాత పట్టణం అయినటువంటి పాత బజారు ఏరియా సమగ్ర అభివృద్ధికి కారణమవుతున్న రోడ్ల వెడల్పు కార్యక్రమానికి సహకరించాలని ఆయన ఆర్యవైశ్యులను కోరారు.

# కర్ణాటకలో... బీఆర్ఎస్ పార్టీకి మద్దతు

- జెడీ(ఎస్)పార్టీ ప్రతినిధులతో కేఆర్టీఏ వ్యవస్థాపకుడి భేటీ
- తెలుగువారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి
- రానున్న ఎన్నికల్లో జెడి(ఎస్) కు మద్దతు ప్రకటించిన సందీప్ మఖ్తల



పార్టీ ప్రతినిధులను కలిసిన కేఆర్టీఏ వ్యవస్థాపకుడు సందీప్ మక్తాల

**నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 8, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీకి మద్దతు కూడట్టడానికి కేఆర్టీఏ వ్యవస్థాపక అధ్యక్షుడు సందీప్ మఖ్తల తనవంతు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా ఆయన హైదరాబాద్ కర్ణాటక జిల్లాలోని కన్నడ రాష్ట్ర తెలంగాణ అసోసియేషన్(కేఆర్టీఏ) సభ్యులతో పా టు ఆయా జిల్లాల జెడీ(ఎస్) అధ్యక్షులతో సందీప్ మఖ్తల సమావేశమవుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం కేఆర్టీఏ బృందం బీదర్ జిల్లాలో పర్యటించింది. తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీకి జేడీ ముందునుంచే మద్దతు తెలుపుతోంది. సీఎం కేసీఆర్ జాతీయ రాజీకయాల పై ఫోకస్ పెట్టగా దానికి జెడి(ఎస్) పార్టీ అండగా ఉంటుందని జెడి(ఎస్) రథసారథి దేవేగౌడ సైతం గతంలో ప్రకటించారు. బీఆర్ఎస్ నిర్ణయం విజయవంతం కావాలని దేవేగౌడ ఆకాం క్షించడంతో పాటు, తెలంగాణ ప్రజలకు జెడీ(ఎస్) అండగా ఉంటుందని దేవేగౌడ హామీ ఇచ్చారు. గత నెలలో జెడి(ఎస్) రధసారథి దేవేగౌడ కేఆర్టీఏ అధ్యక్షుడు సందీప్ మక్తల బృందం కలిసి దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ ఆవశ్యకతను తెలియజే యడంతో పాటు వచ్చే ఎన్నికల్లో జెడి(ఎస్) పార్టీకి మద్దతు ప్రకటించారు. అందులోభాంగా త్వరలో క ర్ణాటకలో జరగనున్న ఎన్ని కలకు సంబందించి మం గళవారం స్థానిక కేఆ ర్టీఏ ప్రతినిధులతో సందీప్ మ క్తల బీదర్‌లో విస్తృం గా పర్యటించారు. జెడీ (ఎస్) ప్రతినిధులతో స మావేశం కావడంతో పాటు ఎన్నికల్లో అనుసరించాల్సి న వ్యూహ్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన వివిధ అం శాలను గురించి చర్చించా రు. జెడి(ఎస్) బీదర్ అధ్య క్షుడు సోల్బూర్ రమేష్ పా టిల్ తన ఫామ్‌హౌస్ లో దాదాపు 3గంటలపాటు సందీప్ ముక్తల్‌తో సమావేశమై వివిధ అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా సందీప్ మక్తల్ బీదర్ పర్యటనను ఉద్దేశాన్ని వివరిస్తూ తెలం గాణ సరిహద్దులో కర్ణాటక రాష్ట్రంలో ఉంటున్న తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వచ్చే కర్ణాటక ఎన్నికల్లో జెడి(ఎస్) తమ మెనిఫె స్టోలో పొందుపరచేలా కేఆర్టీఏ కృషి చేస్తుందని తెలి పారు. దీంతో పాటు తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ ఆవశ్యకతను అక్కడి ప్రజలకు తెలియజేయడంతో తమ వంతు ప్రయ త్నం చేస్తున్నామన్నారు. హైదరాబాద్, కర్ణాటక కు చెందిన మిగతా జిల్లాల పర్యటనతో పాటు జెడీ(ఎస్) జిల్లా అధ్యక్షులతో త్వరలో భేటీ కాను న్నట్లు సందీప్ మక్తాల తెలిపారు. దేశ రాజకీయా ల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ఏర్పాటు చేవారని సందీప్ మక్తాల తెలిపారు. మాజీ ప్రదానీ దేవేగౌ డ రాజకీయ అనుభవం,జెడీ(ఎస్) మద్దతుతో రాబోయే కాలంలో నిజాం హైదరాబాద్ రాష్ట్రం లోని ప్రస్తుత కర్ణాటక ప్రాంతంలో కేఆర్టీఏ ను విస్తరించనున్నట్లు సందీప్ మక్తాల వెల్లడించారు. ఈ సమావేశంలో సెక్రటరీ జనరల్ ఈవీ సతీష్, సభ్యులు సుదర్శన్, జయప్రకాష్, పాల్గొన్నారు.



అలంపూర్ చౌరస్తాలో లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం

# పేదలకు ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి

## - ఎమ్మెల్యే అబ్రహం

**ఇటిక్యాల, నవంబర్ 8, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బం దులతో బాధపడుతూ వైద్య చికిత్స చేసుకోలేని నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని అలంపూర్ ఎమ్మె ల్యే అబ్రహం అన్నారు. మంగళవారం అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అలంపూర్ నియోజకవర్గంలోని 7 మండలాలు, సీఎం సహాయ నిధి 33 చెక్కులు మంజూరు కాగా రూ.10లక్షల37వేల500 విలువగల చెక్కు లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ పేద ప్రజలకు ఆర్థిక భరోసా ఇస్తూ అండగా ఉంటుం దని సీఎం కేసీఆర్ సీఎం సహాయ నిధి మంజూరు చేస్తున్నారని అన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమ లు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుందని అన్నారు. ఆపదలో సీఎం సహాయ నిధి ఆదుకుంటుందని ఆయన తెలిపారు. అదే విధంగా మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహా యాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు. వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని బాదితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల చైర్మెన్లు, వైస్ చైర్మెన్లు, వివిధ మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీ లు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు న్యాయం చేసే వరకు పోరాటం



గుడిసెల పోరాటంలో పాల్గొన్నా నాయకులు

**అమరచింత, నవంబర్ 8 ప్రభాతవార్త :** ఇండ్లులేని పేదలకు ప్రభుత్వం పట్టాలిచ్చి 25ఏండ్లు గడుస్తు న్న ప్రభుత్వం స్థలాలు చూపడం లేదని, పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని సీపీఎం మండల నాయకులు అజయ్ అన్నారు. మంగళవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని దుంపాయికుంటలో జరుగుతున్న గుడిసెల పోరా టాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడు తూ ప్రభుత్వం పేదలకు పట్టాలిచ్చి 25ఏండ్లు అ యిన స్థలాలు చూపకుండా ప్రభుత్వ అధికారులు కాలపాయన చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం హద్దులు చూపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలు ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఎం నాయకులు బి.వెంకటేష్, శ్యామ్‌సుందర్,బుచ్చన్న, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి దారుణహత్య

## గొంతు నులిమి చంపిన గుర్తు తెలియని వ్యక్తులు



అమరవాధి వరలక్ష్మీ (ఫైల్)

**వనపర్తి క్రైమ్, నవంబర్ 8, ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధి 2వ వార్డులో అమరవాధి వరలక్ష్మీ(65) అనే వృద్ధురాలిని గొంతునులిమి చంపిన గుర్తు తెలియని దుండగులు. కుటుంబ స భ్యులు తెలిపిన వివరాల ప్రకారం వరలక్ష్మీ ని కాళ్లు చేతులు కట్టేసి గొంతు నులిమి చంపి డబ్బు, బంగారం ఎత్తుకెళ్లినట్లు ు. వృద్ధురాలి కొడుకు చంద్రశేఖర్ మాటల్లో తన తల్లి గత 11 సంవత్సరాలుగా తండ్రి చనిపోయిన అనంతరం ఇంట్లో ఒంటరిగా ఉంటుందని మంగళవారం ఉదయం కాలనీ వాసుల నుండి తనకు ఫోన్ రావడంతో వ చ్చి చూసేసరికి తల్లి కాళ్లు చేతులు కట్టేసి టవల్ తో మెడ కు చుట్టి చంపారని తెలిపారు. ఇంట్లో ఉండే బీరువా నుండి డబ్బులు, బంగారం ఎత్తికెళ్లినట్లు తెలిపారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలి హత్యతో కాలనీ వాసులు భయభ్రాంతులకు గురౌతున్నట్లు చుట్టుపక్కలవారు తెలిపారు. సంఘటనను తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన హత్య జరిగిన ప్రాంతానికి క్ల్యూస్ టీమ్ తో చేరుకొని ఆధారాల సేకరణ కోసం హత్య జరిగిన స్థలాన్ని డాగ్ స్క్వాడ్‌తో ఇన్వెస్టిగేషన్ ప్రారంభించిన పోలీసులు. ఘటనా స్థలాన్ని పరి శీలించిన ఎస్పీ అపూర్వరావు. హత్య జరిగిన విషయాన్ని తెలుసుకున్న ఎస్పీ అపూర్వరావు వృద్ధురాలు హత్యకు గురైందన సమాచారం అందడం తో జిల్లా పోలీసు యంత్రాంగం ఘటన స్థలాన్ని పరిశీలించి వృద్ధురాలిని హత్య చేసిన దుండగులను రెండు రోజుల్లో అరెస్టు చేస్తామని తెలిపారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం

## - మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ బి.శ్రీనివాస్ గౌడ్



అన్నదానం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి టౌన్, నవంబర్ 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో యువతకు ఉపాధి మార్గా లు అన్వేషించే విజన్ ఉన్న నాయకుడు టీపీసీ సీ అధ్యక్షుడు రేవంత్ రె డ్డి అని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళ వారం టీపీసీసీ అధ్యక్షు డు రేవంత్ రెడ్డి జన్మది న వేడుకల ను పురస్క రిం చుకొని శ్రీనివాస్ గౌ డ్, రేవంత్ రెడ్డి మిత్రమండలి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వృద్ధాశ్రమం లో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగే నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర రేవంత్ రెడ్డి కి మ రింత బలం చేకూరుస్తుందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవాడు, ప్రతి రైతు, ప్రతి కార్మికుడు, ప్రతి ఉద్యోగి సుభిక్షంగా ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కి భగవంతుడు ఆరోగ్యంగా ఉండే జీవితాన్ని ప్రసాదించాలనీ ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో రేవంత్ రెడ్డి మిత్రమండ లి నాయకులు వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్ బ్రహ్మంచారి, రఘువీర్ రెడ్డి, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖేష్ అంబానీ దిష్టిబొమ్మ దహనం



దిష్టి బొమ్మ దహనం చేస్తున్న నాయిబ్రాహ్మణులు

**వనపర్తి టౌన్, నవంబర్ 8, ప్రభాతవార్త :** హెయిర్ కటింగ్ రంగంలోకి రిలయన్స్ రావడాన్ని వ్యతిరేకి స్తూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం, వనపర్తి జిల్లా కమిటీ, వనపర్తి టౌన్ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టిన అనంతరం రిలయన్స్ అధినేత మేకేశ్ అంబానీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన నాయిబ్రాహ్మణులు. భారతదేశ ంలో, తెలంగాణ రాష్ట్రంలో క్షవరవృత్తిలోకి ఇతర సామాజిక వర్గాలను, రిలయన్స్ అంబానీ లాంటీ బడ పెట్టుబడిదారీ కార్పోరేట్ కంపెనీలు, కార్పోరేట్ సెలూన్ లను ఏర్పాటు చేయకుండా అరికట్టే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసు కొని, నాయిబ్రాహ్మణుల క్షవరవృత్తి భద్రత కోసం ప్రభుత్వం జోఓ జారీ చేయాలని, సెలూన్లను నడుపుతూ జీవనాధారం పొందుతున్న నాయి బ్రాహ్మణులకు అండగా నిలవాలని, నాయిబ్రాహ్మణుల కులవృత్తి హక్కును ఇతర సామాజికవర్గ, కులస్థులకు, బడా పెట్టుబడిదారీ కంపెనీలకు అవకాశం ఇవ్వ కుండా క్షవరవృత్తి పై నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి పేటెంట్ హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తూ బడా కార్పోరే ట్ సంస్థ రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మనిగిళ్ల సత్యం నాయి, టౌన్ అధ్య క్షుడు పూడూరు మోహన్ నాయి, టౌన్ ప్రధాన కార్యదర్శి సదుర్ల మహేందర్ నాయి, టౌన్ గౌరవ అధ్యక్షుడు సదుర్ల రామస్వామి నాయి, సంఘం సీనియర్ నాయకులు కల్వరాల శ్రీనివాసులు నాయి, మందపురం కృష్ణయ్య నాయి, కోకిల వెంకటేష్ నాయి, చందాపూర్ పాండు నాయి, చింత కుంట సదుర్ల ఆంజనేయులు నాయి, చింతకుంట సతుర్ల నాగరాజు నాయి, సదుర్ల సంపత్ నాయి, పాన్‌గల్ సదుర్ల ఆంజనేయు లు నాయి, అశ్విని గోవిందు నాయి, పుల్లూరు పాండు నా యి, బ్యాండ్ చంద్రయ్య నాయి, పుల్లూరు నరసిం హ నా యి, సదుర్ల చిన్ననాయి, అశ్విని మంజునాథ్ నాయి, అశ్విని చంద్రకుమార్ నాయి, శ్రీరంగాపూర్ సాయిబాబ, సదుర్ల సి ద్దు నాయి, బాలకృష్ణ నాయి, పెద్దమందడి శ్రీనివా స్ నా యి, విశ్వనాథం నాయి, సన్నాయిల శేఖర్ నాయి, సన్నా యిల గోవిందు నాయి, అశ్విని ప్రకాష్ నాయి, అశ్విని ప వన్ నాయి, కుమార్ నాయి, పరమేష్ నాయి పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణ హామీని నిలబెట్టుకోండి

## - ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్

**అమరచింత, నవంబర్ 8, ప్రభాతవార్త :** శంకుస్థాపన చేసిన నెల రోజుల్లో కొంకనోనిపల్లి కాల్వపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి హా మీ నిలబెట్టుకోవాలని కోరారు. మంగళవారం బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ విమర్శిం చారు. వెంటనే బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేసి హామీ నిలబెట్టుకో వాలని కోరారు. మంగళవారం బ్రిడ్జి నార్మిణ స్థలాన్ని సంద ర్శించి మాట్లాడారు. గ్రామం నుంచి పొలాలకు చిన్నచింత కుంట కు మనుషులు వాహనాలు ఈ కాలువ దాటే వెళ్తాయ ని పేర్కొన్నారు. ఉంద్యాల చెరువు నుంచి అమరచింత చెరువు కు ఈ కాలువ వెళ్తుందని తెలిపారు. కాగా కొంనోనిపల్లి వద్ద కాలువలో నుంచే పొలాలకు, చిన్నచింతకుం టకు మనుషులు వాహనాలు వెళ్తాయని తెలిపారు. దీంతో కాలువ అక్కడ చాలా వెడల్పుగా, లోతుగా తయారై నీళ్లలో ఉంచి దాటేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నెల రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే కాలువ పై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని శంకుస్థాపన కూడా చేశారని తెలిపారు. ఈ సందర్భంగా పనులు ప్రారంభించి నెల రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నెల రోజుల్లో పూర్తి సంగతి అలా ఉంచి కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. ఇచ్చిన హా మీని అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ కాలువ బ్రిడ్జి పై నుండే 5కిలో దూరంలోని చిన్నచింతకుంట ప్రజలు వెళ్తారని తెలపారు. మట్టిరోడ్డే ఉందని వర్షాకాలంలో ప్రయాణానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. చిన్నచింతకుంట వరకు సీసీ రోడ్డు వేసి ప్రజల కష్టాలు తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన ఉపసర్పంచ్


రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న గ్రామస్తులు,ఉపసర్పంచ్

**బషీరాబాద్,నవంబర్ 8,ప్రభాతవార్త:**
తమ గ్రామాన్ని పంచాయతీగా ప్రకటించే వరకు రిలే నిరాహార దీక్షను విరమించేది లేదని మల్కాన్ గిరి గ్రామస్థులు, యువకులు అన్నారు. కాశీంపూర్ అనుబంధ గ్రామం అయినా మల్కాన్ గిరి ఉపసర్పంచ్ నాగేష్ రిలే నిరాహార దీక్షకు మద్దత్తు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ పాలకులు నిర్లక్ష్యం వహించటంతో తమ గ్రామం ఇంకా అభివృద్ధికి నోచుకోలేదన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామాన్ని పంచాయతీగ ప్రకటించాలని కోరుతున్నారు.

## స్వర్గీయ బందెప్ప,నాన్యానాయక్‌ల సంస్మరణ సభ

-ముఖ్యఅతిథిగా హాజరై నివాళ్లులర్పించిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి


నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ,టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

**దౌల్తాబాద్,నవంబర్ 8,ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక చెన్నకేశవ ఫంక్షన్ హాల్‌లో స్వర్గీయ ఉపాధ్యాయులు బందెప్ప,నాన్యానాయక్‌ల సంస్మరణ సభ మంగళవారంరోజు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జంగయ్య,చావ రవి,రాష్ట్ర నాయకులు, జిల్లా మండల నాయకులు,ప్రజా ప్రతినిధులు,ఉపాధ్యాయులతో కలిసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్‌విజయ్ కుమార్, జడ్పీటీసీ కోట్లమహిపాల్,ఎంఈఓ వెంకటయ్య,గ్రామ సర్పంచ్ శిరీష, పంచాయితీ కార్యదర్శి ఆనంద్,వివిధ మండలాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు,బందెప్ప,నాన్యానాయక్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### చెరువులో చేపపిల్లలను వదిలిన ముదిరాజ్ సంఘం నాయకులు

**బొంరాస్‌పేట్,నవంబర్8,ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండలం వడిచర్ల గ్రామంలో ముదిరాజ్ సంఘం నాయకులు ప్రభుత్వం ఉచితంగా అందించిన చేపపిల్లలను పెద్దచెరువులో 30వేల చేపపిల్లలను వదలడం జరిగిందని సంఘం సభ్యులు అన్నారు.చేపపిల్లల పంపిణీ ద్వారా చెరువులలో చేపలు పెరిగిన తర్వాత వాటిని అమ్మడం ద్వారా ముదిరాజ్‌లకు ఉపాధి లభిస్తుందన్నారు.కార్యక్రమంలో కృష్ణ,వెంకటేషం, బిచ్చన్న,రాములు,విష్ణు,జాను,శ్రీను,శివ,సంఘంనాయకులు పాల్గొన్నారు.

## బాలుడి హంతకుడిని కఠినంగా శిక్షించాలి


కొడంగల్‌లో నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

**కొడంగల్ రూరల్, నవంబరు 8 (పభాతవార్త):**
బాలుడి హంతకుడిని కఠినంగా శిక్షించాలని అంబేద్కర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గత నెల 29న కొడంగల్‌లో బాలుడు రజాఖాన్‌ను కిడ్నాప్ చేసి అతి కిరాతకంగా హత్య చేసిన నిందితుడు అజయ్‌కు ఉరి శిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. మానవమృగంలా మారి బాలుడిని హత్య చేసిన నిందితుడికి శిక్ష విధించేంత వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు నిందితుడిని కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. నిరసనలో అంబేద్కర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు యు.రమేశ్‌బాబు, కొత్తూర్ చంద్రయ్య, సూర్యనాయక్, మాసాని వెంకటయ్య, జగన్ మోహన్, కొత్తూర్ బాలు, కొత్తూర్ లక్ష్మయ్య, శకనప్ప, ఆశప్ప, వెంకటయ్య, ఏర్పుల మోహన్, జీ.రాములు, మైలారం శ్రీనివాస్, డి.యేసు, కే.బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

**షాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త :**
దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి తెలిపారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలో దివంగత నేత రాజేందర్‌రెడ్డి 67వ జయంతి వేడుకలు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాద్య, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డిలతో కలిసి ఘనంగా నిర్వహించారు. రాజేందర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పేదల పెన్నిధి, బడుగు, బలహీన వర్గాల ఆశజ్యోతి పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మొయినాబాద్ జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు కొలన్ ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్‌చైర్మెన్ శేఖర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పీసరి సతీష్‌రెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు షబ్బీర్ అలీ, కోఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా, నాయకులు మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, నర్సింగ్‌రావు, నర్సింహ్మారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

## చౌదరిగూడలో ఆటో చోరీ

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 8,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో సోమవారం రాత్రి ఆటోను గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన ఎండి అజ్మీరికి చెందిన ఎపి 22 డబ్లు 1540 నెంబర్ గల ఆటోను దొంగిలించినట్లు తెలిపారు. అజ్మీరి ఆటో దొంగిలించిన వ్యక్తులు షాద్‌నగర్‌కు చెందిన టాటా ఎసీ ఏపీ 24 టీవి 0393 నెంబర్ గల వాహనాన్ని అక్కడ వదిలేని వెళ్లినట్లు తెలిపారు. టాటా ఏసీ వాహనాన్ని వదిలిలేసి తన ఆటోను దొంగిలించినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పెర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# భక్తి, శ్రద్ధలతో కార్తీకపౌర్ణమి వేడుకలు

**ఘట్‌కేసర్, నవంబర్ 8, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలంలో కార్తీకపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం చంద్రగ్రహణం ఉండటంతో కొందరు సోమవారం నాడే కార్తీకపౌర్ణమిని జరుపుకున్నారు. ప్రజలు ఇళ్లలో శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు, కేదారగౌరీ నోములను భక్తి, శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పలు శివాలయాల్లో ఉదయం సాయంత్రం భక్తులు కార్తీక దీపాలను వెలిగించారు. ఘట్‌కేసర్, పోచారం, సంస్కృతిటౌన్‌షిప్, చౌదరిగూడ, వెంకటా ద్రిటౌన్‌షిప్, ఎదులాబాద్, కొర్రెముల, ప్రతాపసింగారం, ఘణాపూర్, వెంకటాపూర్, మర్రిపల్లిగూడ, కొండాపూర్, ఎన్‌ఎఫ్‌సీనగర్, నారపల్లి, కాచవానిసింగారం, అన్నోజీగూడ, ,ఆర్‌జికెకాలనీ, యంనంపేట్, ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, మక్తా తదితర గ్రామాల్లో కార్తీకపౌర్ణమి పర్వదినాన్ని భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. ఘట్‌కేసర్‌లో బంతి, చామంతి పూజలు, పూజాసామాగ్రీ, ప్రమిదల విక్రయాలు జోరుగా జరిగాయి. పోచారం లోని సర్వమంగళాదేవి సమేత స్పటిక లింగేశ్వరస్వామి ఆలయం, శివారెడ్డిగూడ శ్రీప్రసన్న వీరాంజనేయ మల్లికార్జునస్వామి, లింగాలకుంట శ్రీనాగలింగేశ్వరస్వామి, అన్నోజీగూడ శ్రీగాయత్రీదేవాలయం, యంనంపేట్ శ్రీరంగనాథ,


శివారెడ్డిగూడలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

వెంకటేశ్వరస్వామి, వెంకటాపూర్ శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి శివాలయం, ఎదులాబాద్‌లోని భ్రమరాంబమల్లికార్జునస్వామి, ఎన్‌ఎఫ్‌సీనగర్ శ్రీవిశ్వేశ్వరగి రిక్షేత్రం, ప్రతాపసింగారం భవానిచంద్రమౌళీశ్వరస్వామి ఆలయం,తదితర ఆలయాల్లో సాయంత్రం ప్రజలు పెద్ద సంఖ్యలో వెళ్లి కార్తీక దీపాలను వెలిగించారు.

## మార్పు కోసమే షర్మిలమ్మ పాదయాత్ర

- వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం
- 3వేల కిలోమీటర్లకు పైగా కొనసాగుతున్న ప్రజాప్రస్థానం పాదయాత్ర

**షాద్‌నగర్, నవంబర్ 8, (ప్రభాతవార్త) :**
వైఎస్సార్‌టీపీ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ తెలంగాణ రాష్ట్రంలో అధికారమదాన్ని నిలదీస్తూ, ప్రజల పక్షాన నిలబడటానికే ప్రజాప్రస్థానం పాదయాత్ర చేపట్టారని వైఎస్సార్‌టీపీ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి. ఇబ్రహీం అన్నారు. మంగళవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... వైఎస్ షర్మిలమ్మ పాదయాత్రతో రాష్ట్రంలో ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకుంటున్నారని, ప్రజలకు అండగా ఉండటానికే వేల కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తుందని, ఈ కుటుంబ పాలనలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఉద్యోగాలు లేక ఎంతో మంది యువత నిరుద్యోగులుగా నిలుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. షర్మిలమ్మ పాదయాత్రతో మూడు వేల కిలోమీటర్లు పూర్తి చేసుకోవడం ప్రజల అభిమానంతోనే సాధ్యమైందని, ప్రజలే షర్మిలమ్మను నడిపిస్తున్నారని అన్నారు. వైఎస్సార్ ఆశయ సాధన కోసమే వైఎస్ షర్మిలమ్మ ఒక మహిళగా, ఒక వ్యవస్థగా, ఒక పార్టీ నాయకురాలిగా ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని, ఆమె పోరాటంలో తాము సహితం పాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజల సమస్యలపై పోరాటం చేయడానికి వైఎస్ షర్మిలమ్మ వెంటే ప్రతి వైఎస్సార్‌టీపీ నాయకుడు, కార్యకర్త ఉంటాడని ఆయన పేర్కొన్నారు. రైతన్నలు, నిరుద్యోగులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం షర్మిలమ్మ అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఆయన కొనియాడారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో వైఎస్సార్ టీపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజలకు పూర్తి న్యాయం జరుగుతుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు.

# ప్రతి తెలంగాణ ఉద్యమకారులతో త్వరలోనే సమావేశం

### -కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి,జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఎండి అఫ్జల్‌ఖాన్

**శామీర్‌పేట, నవంబరు 8, ప్రభాతవార్త**
ప్రతి గ్రామంలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులతో త్వరలోనే సమావేశం నిర్వహిస్తున్నట్లు, రాజకీయ ఇబ్బందులపై చర్చించటం జరుగుతుందని కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఎండి అఫ్జల్‌ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పలువురు టిఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులకు ఎదురవుతున్న రాజకీయ ఇబ్బందులను పరిష్కరించుకోవటానికి త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యమకారులు అంతా అసంతృప్తిలో ఉన్నందున వారి ఇబ్బందులను సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల దృష్టికి తీసుకవెళ్లటానికి త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఉద్యమకారులపై చైతన్యం చేయటం జరుగుతుందని, హక్కుల కోసం ప్రశ్నించటానికి చర్చించటం జరుగుతుందన్నారు. ప్రధానంగ తెలంగాణ ఉద్యమకారులు అణచివేతకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీలు బలహీనపడే పరిస్థితి ఉందని ఎండి అఫ్జల్‌ఖాన్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన టిఆర్ఎస్ నాయకులకు గుర్తింపు కరువైందని, సమన్యాయం అందటం లేదని, పదవులు


శామీర్‌పేటలో మాట్లాడుతున్న కసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి,జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఎండి అఫ్జల్‌ఖాన్,పాల్గొన్న నాయకులు

కూడ దక్కటం లేదన్నారు. కొందరు స్వార్థరాజకీయాలతో వారి ప్రయోజనాలతో ఉద్యమకారులకు ఇబ్బందులు కల్గుతున్నట్లు తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు పూర్తి స్థాయిలో న్యాయం జరగాల్సిన అవసరం కూడ ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం, అధికార పార్టీ గుర్తించాల్సిన అవసరం ఉందని దీని కోసం ప్రత్యేకంగ తెలంగాణ ఉద్యమకారుల సమావేశం ఏర్పాటు చేయటం జరుగుతుందని ఎండి అఫ్జల్‌ఖాన్ పేర్కొన్నారు. దీనిలో ఆయనతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు,కెసిఆర్ సేవాదళం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని సన్మానించిన టిఆర్ఎస్ నాయకులు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న టిఆర్ఎస్ నాయకుల దృశ్యం

**తలకొండపల్లి నవంబర్8,ప్రభాతవార్త :**
మునుగోడు ఉప ఎన్నికల్లో ఇంచార్జిగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఉండి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఎంతో కృషి చేశారని వారు ఇంచార్జీగా ఉన్న తుమ్మలపల్లి,రేవల్లి గ్రామాల్లో 265 ఓట్ల అధిక్యత సంపాదించి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం సాధించడంలో ఎంతో శ్రమించారని ఎమ్మెల్సీని నాంపల్లి మండల జడ్పిటిసి ఎవియన్ రెడ్డి,రేవల్లి సర్పంచ్ గోపాల్ రెడ్డి తదితర మండల నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## గీతామందిర్‌లో కార్తీక విశేష పూజలు


ఘట్‌కేసర్ గీతామందిర్‌లో అన్నదానం చేస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, నవంబర్ 8, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లోని గీతామందిర్‌లో కార్తీకమాసం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. అఖండ హరేరామహరేకృష్ణ నామసంకీర్తన, కార్తీకదీపోత్సవం, రాధాకృష్ణుల అభిషేకం ఘనంగా నిర్వహించారు. భగవద్గీత పారాయణం, గురుపూజ మహోత్సవం, హారతి జరుగగా శ్రీసదానందయోగీశ్వర్లు (సంజీవయ్య) చతుర్మాహస్య మౌనదీక్ష విరమణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఆలయంలో స్వామిని దర్శించుకొని సాయంత్రం కార్తీకదీపాలను వెలిగించారు. కొండాపూర్‌కు చెందిన అన్నదాత యాదిరెడ్డి ఆధ్వర్యంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి నవంబర్ 8,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన ఎండి వజీర్ అలీ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు మరణించారు.ఈ విషయం తెలుసుకున్న ఉప సర్పంచ్ అజీజ్ ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దహన సంస్కారాల కోసం 3వేల రూపాయలను అందజేశారు.అదే విధంగా వార్డు సభ్యులు ద్వారా విషయం తెలుసుకున్న సర్పంచ్ సిఎల్ సంగీత శ్రీనివాస్ యాదవ్‌లు కూడా 3వేల రూపాయలు,టిఆర్ఎస్ మైనార్టీ సభ్యులు దస్తగిరి ద్వారా జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి మూజీబుర్ రహ్మాన్ విషయం తెలుసుకొని రూ.3వేలను అందజేశారు.ఉప సర్పంచ్ అజీజ్ 2వేల రూపాయలు,ఎంపిటిసి మల్లెకెడి అంబాజీ రూ.1000లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మల్లెకెడి అంబాజీ, ఉప సర్పంచ్ అజీజ్,నాయకులు ఎండి మహామూద్ సి.లింగం యాదవ్,వద్దే రాజు,ఎండి షకీల్,వార్డు సభ్యులు శ్రీరామ్,టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్,నాయకులు అభిలాష్,పరంధాములు, శ్రీశైలం,బాలయ్య, మల్లేష్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## మనసులను హత్తుకునేలా విద్యార్థుల ప్రదర్శనలు

**హైదరాబాద్, నవంబర్ 8,ప్రభాతవార్త:** స్వాతంత్ర్యం, స్వేచ్ఛను పొందిన ఘడియలను గుర్తుచేసుకుంటూ విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు మనసులను హత్తుకునేలా చేశాయి. చిన్నారులు రెండువందల సంవత్సరాలు మన దేశాన్ని పాలించిన ఇంగ్లీష్ వారి నుంచి పొందిన స్వేచ్ఛను చూపిస్తూ చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈమేరకు మంగళవారం దక్రీక్ ప్లానెట్ సీడ్స్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని నగరంలోని పిజెఆర్ మైదానంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భారతీయం గొట్టిపాటి సత్యవాణి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులు కార్గిల్ యుద్ద విజయం, రక్షణదళాల గూర్చి, అను ఆయుధ ఆవిష్కరణను సాధించేందుకు చేసిన కృషిని ప్రదర్శించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు ప్రీతిరెడ్డి వార్షికోత్సవ నివేదికను సమర్పించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక మాసం మహోత్సవాలు

చార్మినార్,నవంబరు 8 ప్రభాతవార్త : కార్తీక మాసం సందర్భంగా సోమవా రం రాత్రి చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరంలో కార్తీక మాసం మహోత్స వాలు అత్యంత వైభవంగా జరిగాయి.పాతబస్తీతో పాటు జంట నగరాల లోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు మందిరంలో పూజలు నిర్వహిం చారు.సోమవారం సాయంత్రం పూజలు జరిగిన అనంతరం మందిరంలో మహా అన్నకూట్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో చార్‌కమాన్ జెవెల్లర్స్ అండ్ షరాఫా అసోసియేషన్ ప్రతినిధులు అజయ్ కుమార్ అగర్వాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.కాగా పాతబస్తీలోని ప్రాం తాలలో అన్నదాన కూట్ కార్యక్రమాలు జరిగాయి.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్,నవంబరు 8 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 9వ తేదీ బుధవారం ఉదయం 11 నుంచి 1 వరకు హాసన్ నగర్, జూపార్కు రోడ్డు,శాస్త్రిపురం,మీరాలం చెరువు,రషీద్ కాలనీ,11 నుంచి 12 గంటలు వరకు ఉప్పుగూడ,తానాజీనగర్,లలితాబాగ్,అంబికానగర్,పటేల్ నగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలపి వేయనున్నట్లు ఫలక్‌నుమా సిబిడి ఎడిఇ మధుసూధన్‌రెడ్డి తెలిపారు.

## పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం

చార్మినార్,నవంబరు 8 ప్రభాతవార్త : పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్ అన్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్ ఆధ్వర్యంలో మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు,పలువురు టిఆర్ఎస్ నాయకులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను కలిసి శాలువ కప్పి సన్మానంచారు.ఈ సందర్భంగా పుస్తె శ్రీ కాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్నదని తెలిపారు.ప్రజలు మునుగోడు ఎన్నికల్లో బిజెపికితగిన గుణ పాఠం చెప్పారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ పుట్ట పురుషోత్తం, మాజీ సర్పంచ్ కాశిరెడ్డి శ్రీను,టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణంతో ఆలయాలు మూసివేత

హైదరాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త : చంద్రగ్రహణం కారణంగా నగరంలో ఆలయాలు మూసివేశారు. ఈ ఏడాది చివరి చంద్ర గ్రహణం కనిపించింది. హైదరాబాద్‌లో చంద్ర గ్రహణం పాక్షికంగా కనిపించింది. ఈ సందర్భంగా ఆలయాలు మూసివేశారు. నగరంలో చంద్ర గ్రహణం మంగళవారం సాయంత్రం 5.40 గంటలకు ప్రారంభమై 7.26 గంటలకు ముగిసింది. అంటే గంట 46 నిమిషాల పాటు గ్రహణం కొనసాగింది. శ్రీనగర్ కాలనీ,హిమాయత్‌నగర్ లిబర్టీ, జూబ్లిహిల్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు, చిక్కడపల్లిలోని శ్రీవేంకటేశ్వర స్వామి టెంపుల్, సికింద్రాబాద్ గణేష్ టెంపుల్, సంఘీ టెంపుల్, బిర్లాటెంపుల్, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి టెంపుల్,జూబ్లీహిల్స్ పెద్దమ్మటెంపుల్, కట్టమైసమ్మ టెంపుల్, పాతబస్తీ భాగ్యలక్ష్మీ టెంపుల్, బల్కంపేట ఆలయాలు, చిలుకూరు బాలాజీ టెంపుల్, నల్లకుంటలోని శ్రీశృంగేరి శంకరమఠం ఆలయాలు మూసివేయబడ్డాయి. తిరిగి బుధవారం ఆలయాలు తెరుచుకోనున్నాయి.పుణ్యహవచనం, ఆలయ శుద్ధి అనంతరం భక్తులకు దైవదర్శనం మొదలవుతుంది. ఇక..ఈ గ్రహణం సాయంత్రం పూట ఏర్పడుతుండటంతో అర్చక పండితుల సలహాల మేరకు పలువురు ఆహార నియమాలు పాటించారు.

## జాతీయ స్థాయిలో రాణించాలి


కరాటే విద్యార్థులతో ప్రజా పత్రినిధులు, నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 8,(ప్రభాతవార్త):**
గ్రామీణ ప్రాంతాల్లోని యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షు డు హాఫీజ్ అన్నారు. మండలంలోని పెద్ద ఎల్కిచర్లలో బ్రూస్‌లీ కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నమెంట్ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో ప్రతిభ కన బరిచిన కరాటే విద్యార్థులకు ఆయన అభినందించారు. అనంతరం ఛాంపియన్‌సిప్ సాధించిన శివాజీకి ప్రసంసా పత్రాలతో పాటు ట్రోపి అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు రవిందర్‌రెడ్డి, సర్పంచ్ కమ్మరి భూపాలచారి, ఎంపిటీసీ మల్లేష్, కృష్ణ, శేఖర్, మాస్టర్ నందు, రమేష్, గోపాల్, వెంకటేష్, రత్నయ్య, శ్యామ్, రాధకృష్ణ, అంతయ్య పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు ఆర్థిక సహాయం

-ఉరేళ్ల సర్పంచ్ జాంగీర్


ఉరేళ్ల గ్రామ పంచాయతీ కార్మికులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న సర్పంచులు జాంగీర్, వెంకటేశం గుప్తాలు

**చేవెళ్ళ,నవంబర్ 8,ప్రభాతవార్త :**
ఉరేళ్ల గ్రామ పంచాయతీ కార్మికులకు అర్దిక సహయం చేస్తామని ఉరేళ్ల సర్పంచ్ జాంగీర్ అన్నారు. మంగళవారం ఉరేళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో పనిచేసే గ్రామ పంచాయతీ కార్మికులకు దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశం గుప్తా, రామన్నగూడ సర్పంచ్ శంకర్, మీర్జాగూడ సర్పంచ్ బీమయ్యలతో కలిసి అర్దిక సహయం అందజేశారు. గ్రామం లోని రోడ్డుకిరువైపుల పరిశుభ్రం చేస్తుండగా కార్మికులకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఉరేళ్ల సర్పంచ్ జాంగీర్ మాట్లాడుతూ కార్మికులను అదుకుంటామన్నారు. గ్రామంలో పరిసరాలు శుభ్రంగా ఉంచడంతో పాటు గ్రామంలోని సమస్యలు పరిష్కరించడంలో కార్మి కుల పాత్ర కీలకమన్నారు. గ్రామ పంచాయతీ తరుపున కార్మికులను అన్ని విధాలుగా అదుకుంటామన్నారు.

## నందీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**యాచారం నవంబర్ 8,ప్రభాతవార్త :**
మండలంలోని నంది వనపర్తి గ్రామాన్ని గ్రామ సర్పంచ్ ఉదయశ్రీ సహకారంతో దత్తత తీసుకుని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం గ్రామం లోని నందీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం యాచారంలోని ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో రోగులకు, బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు, బాలుర వసతి గృహంలో బాలురకు, గ్రామ పంచాయితీ సిబ్బందికి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ బిఎన్‌రెడ్డి ట్రసుట ద్వారా గ్రామంలోని పేద విద్యార్థులకు చేయూతనిస్తూ, పేద కుటుంబాలకు కష్టం వచ్చినా నేనున్నానంటూ ఆదుకునే మనసున్న మహరాజు అని, గ్రామ ప్రజల మన్ననలను అందుకున్న మహా నాయకుడు శేఖర్‌రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు జోగిరెడ్డి, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సుధాకర్, ఉపాధ్యక్షుడు బాలరాజు, వెంకటేష్, రమేష్, వార్డు సభ్యులు రాధికా శేఖర్,బండి ఉమారాణి అలెగ్జాండర్, మేకం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను కలిసిన టిఆర్ఎస్ నాయకుడు


కెటిఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న సుందర్

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 8,(ప్రభాతవార్త):**
టిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ సీనియర్ నాయకుడు రామగాల్ల సుందర్ మంగళవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిశారు.మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ విజయం సాధిం చిన సందర్భంగా కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీ అభ్యర్థులను గెలిపిస్తున్నాయని అన్నారు.

### జీవ రసాయన పద్దతుల ద్వారా

## వ్యవసాయంతో అధిక లాభాలు

**షాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త :**
జీవ రసాయన పద్దతుల ద్వారా వ్యవసాయంతో అధిక లాభాలు పొంద వచ్చునని ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం (రాజ యోగ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్స్ ఫైండేషన్) నిర్వాహకులు సంతోష్ తెలిపారు. మంగళవారం మండలంలోని ముద్దెంగూడ, షాబాద్, సర్దార్ నగర్ గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుతం అన్నదాతలకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడం, ప్రకృతి వైపరీత్యాలు విపరీతంగా పెరిగిపోయి వ్యవసాయ ఖర్చులు అధికంగా పెరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జీవ రసాయన, యోగ వ్యవసాయం పద్దతులు ద్వారా కలిగే లాభాల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు తిరుపతిరెడ్డి, ఈశ్వర్, గోపాల్, ప్రభాకర్‌రెడ్డి, రమేష్, గోప్యా, విమల, శివ తదితరులు ఉన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న బ్రహ్మకుమారీ విశ్వవిద్యాలయం నిర్వాహకులు సంతోష్